بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 17.03.2017 (Telugu)**

**నేటి రోజులలో దీవులలో హింస పెరుగుచున్నది. రక్షకభటులు అహ్మదీయులను ఇబ్బంది పెట్టుచున్నారు. న్యాయస్థానములు తమ ఇష్టానుసారము తీర్పులు చెప్పి కారాగారములలో వేయుచున్నారు. అల్లాహ్ తఆలా పీడుతున్ని చూచుచున్నాడని, పీడుతుని దుఆలు అల్లాహ్ తఆలా ఆస్థానమునకు చేరుచున్నాయని హింసకు పాల్పడుచున్న వీరు గుర్తుంచుకోవలెను. అల్లాహ్ న్యాయస్థానము తీర్పు చెప్పినప్పడు ఈ క్రూరుల ఇహ పరలోకము రెండు నాశనమగును.**

**ఇస్లాం వ్యతిరేక శక్తులను ప్రణాళిక బద్ధంగా విచ్ఛిన్నం చేయగల స్థోమతి కేవలం అహ్మదియ్య జమాఅత్‌నకు మాత్రమే గలదు. ఇస్లాం అందమును ప్రత్యక్షపరచు, దాని సందేశమును అందించు కార్యము ఇతర ముస్లిములు చేయనే లేరు. వారిలో ఆ ఐక్యత గాని అందుకు తగిన విద్య గాని వారి వద్ద లేనే లేదు.**

*హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 17.03.2017 తేదీన - మస్జిద్ బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ప్రసంగించిరి.

పశ్చిమ లేదా అభివృద్ధి చెందిన దేశములలో బలమైన రాజకీయ పార్టీలు లేదా సంతాన, జాతీయమును ఆశించు రాజకీయుల, పార్టీల ప్రాబల్యము లేదా వారి ప్రాముఖ్యత పెరుగుచున్నది. ప్రస్థుత ప్రభుత్వములు అనగా లెఫ్ట్ పార్టీల ప్రభుత్వములు అనబడే వీటి వల్లనే ఇదంతా జరుగుచున్నదని అనుభవజ్ఞులు వ్రాయుచున్నారు. వీరి ఇమిగ్రేషన్ పాలసీల వలన ఇదంతా జరుగుచున్నది. ఇవే కాక ఇంకా కొన్ని కారణాలు కూడ గలవు. ఈ విషయముల అంతిమ ఫలితము ముస్లిములపై తేలును. ఈ దేశములలో వీరిని రాకుండా అడ్డుకోవాలని అంటున్నారు. వీరు మన సాంప్రదాయాలను అలవర్చుకొలేరు, విడిగా యుంటారు, కనుక వీరిని అడ్డుకోవాలి. వీరి దృష్టిలో కఠినత్వము కూడిన ధర్మముపై వీరు నడుస్తారు. లేదా వీరు ఇక్కడ యుండదలచినచో తమ ఆచారములను వీడి, మా పద్ధతులను పాటించవలెనని అంటారు. ఇలా చేయనిచో వీరు మాతో కలిసి యుండలేరని నిరూపితమగును. తమ వ్యక్తిగత లేదా తమ మత ఉనికిని నిలబెట్టుకోవాలని ఆశించినచో వీరు మా దేశము కొరకు ప్రమాదమని తెలిసిపోతుంది. ముస్లిముల మస్జిదుల గోపరాలు మాకు ప్రమాదని అతి మేర్థత్వ మాటలు మాట్లాడుతారు. వీరి స్త్రీల ముసుగులు మా కొరకు ప్రమాదము. వీరి స్త్రీలు పురుషులతో కరచాలనం చేయకపోవడం లేదా వీరి పురుషులు స్త్రీలతో కరచాలనం చేయకపోవడం మాకు ప్రమాదకరం. ఇక్కడ యు.కె.లో బహుశా ఒక్కరిద్దరు రాజకీయ నాయుకులే ఇలా మాట్లాడతారు. కాని ఇతర దేశములలో దీని గురించి చాలా చర్చ గలదు. దీని గురించి ప్రతి రోజు రాజకీయ నాయకులు వ్యాఖ్యానించుచున్నారు. అనంతరం ముస్లిం దేశములలో కఠినత్వము, ఉగ్రవాదము, చట్టముల ఉల్లంఘన తీవ్ర స్థాయికి చేరినదని నిదర్శనములు కూడ ఇచ్చుచున్నారు. ఇక్కడ మన దేశములలో ఉగ్రవాద దాడులు అధికంగా ముస్లిముల

తరపుననే జరుగుచున్నవి. ఇతర విషయములు ఇస్లాం వ్యతిరేకత వలన మాట్లాడుచున్నారు. కాని దురదృష్టవశాత్తు వీరు చెప్పుచున్న ముస్లిం దేశములలో గల ఉగ్రవాద విషయము వీరిది నిజమే. ఉగ్రవాదులకు, ముస్లిం దేశములలో గల తిరుగుబాటు దార్లకు పశ్చిమ దేశముల నుండే ఆయుధములు లభించుచున్నవి. తమ స్వార్ధములను నెరవేర్చుకొనుటకు, ఇస్లాం వ్యతిరేకతను బహిర్గతపరచుటకు ఎంతో తెలివితో ఈ సంస్థలను బలోపేతం చేశారు. దురదృష్టవశాత్తు ముస్లిముల తమ కర్మలు, కుట్రలు, తిరుగుబాట్లు, ఒకరు మరొకరి హక్కులను చెల్లించకపోవడం, దేశ, జాతి ప్రయోజనాలను తాకట్టపెట్టి తమ స్వంత లాభములకు ప్రాధాన్యతనిచ్చినందునే ముస్లిములకు నష్టము కలిగినది. ఇస్లామీయ బోధనను విస్మరించి, తమ లక్ష్యమును మరచిపోయినందుననే నష్టము కలిగినది. తమ ఆధ్యాత్మిక స్థితిని మెరుగుపరచుకొని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశములను పాటించే బదులు ప్రాపంచిక ఆశ, ప్రాపంచిక గౌరవము, ఉద్ధేశములను పాలకులు కూడ, ఇతర రాజకీయ నాయకులు, విద్యావంతులు ప్రాధాన్యతనిచ్చారు. విద్యావంతులు సమాజమును మరింత అంధకారములో నెట్టివేయుటకు తమ పాత్ర పోషించారు. ఈ కాలపు స్థితిని అవగతం చేసుకొని, ఈ పరిస్థితులకు అనుగుణంగా ఆలోచించి అల్లాహ్ తఆలా ముందుగానే సూచించిన వ్యక్తిని అన్వేషించవలసి యుండెను. ఆ వ్యక్తి విశ్వాసమును తోక చుక్క నుండి తిరిగి తీసుకొచ్చునని, గతించిన ఇస్లాం వైభమును, ముస్లిముల విశ్వాసమును మరల స్థాపించునని తెలుపబడెను. వీరు ఈ విషయమును విస్మరించడమే కాక అల్లాహ్ తఆలా పంపిన వ్యక్తికి విరుద్ధముగా హద్దులు దాటారు. వారిని విశ్వసించేవారిపై దౌర్జన్యములు చేయుచున్నారు. నేటి రోజులలో దీవులలో హింస చాలా పెరిగిపోయినది. రక్షకభటులు అహ్మదీయులను ఇబ్బందికి గురి చేయుచున్నారు. న్యాయస్థానములు తమ ఇష్టానుసారము తీర్పులు వెలువడించి అహ్మదీయులను కారాగారములలో బంధించుచున్నారు. అల్లాహ్ తఆలా, అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశము వలన మేము ఈ కాలపు ఇమామ్‌ను విశ్వసించామని అన్నందుకు కొందరికి ఒక్క సంవత్సరం నుండి మూడు సంవత్సరముల కొరకు శిక్ష పడినది. కారాగారములో యున్న వీరు లేదా శిక్షించిబడిన లేదా నిరీక్షణలో యున్న లేదా పోలీస్ కస్టడీలో యున్న వీరు విశ్వాసమును వీడడం లేదు. అల్లాహ్ తఆలా పీడుతున్ని చూచుచున్నాడు, పీడితుల దుఆలు అల్లాహ్ తఆలా ఆస్థానమునకు చేరుచున్నవి. అతని న్యాయస్థానము తీర్పు చెప్పినప్పుడు ఈ క్రూరుల ఇహ, పరలోకము రెండు నాశనముగను. కనుక అల్లాహ్ తఆలా నిర్ణయముతో వీరు భయపడవలెను. అహ్మదీయులను హింసంచి లేదా ఇస్లాం పేరున తప్పుడు పనులు చేసి తమ ప్రభుత్వము, శక్తి మాటున తమ సపలమని భావించువీరు ఒక రోజుల అల్లాహ్ తఆలా ఆస్థానములో హాజరుకావాలని గుర్తుంచుకోవలెను. ఈ హింసలకు అక్కడ సమాధానము కూడ ఇవ్వవలసి యుండును. ఒక వైపు అనాలోచిత మౌల్వీలు యున్నారు, ఉగ్రవాదులు ఇస్లాం పేరున పీడనము సృష్టించుచున్నారు. మరో వైపు వీరి వలన స్పందించి ప్రాపంచికము వలన ధర్మము నుండి

దూరమున్నవారున్నారు. ఇంకా కొందరు రాజకీయ పాలకులు గలరు. వీరు మౌల్వీలతో ఏకీభవించకున్నను తమ పదవిని కాపాడుకొనుటకు, మౌల్వీలు ప్రజలను రెచ్చగొట్టుతారని మౌనముగా యున్నారు. అల్లాహ్ తఆలా పంపిన వ్యక్తిని నిరాకరించిన ప్రతి ముస్లిం శ్రేణి అల్లాహ్ తఆలా, అతని ప్రవక్త ఆదేశముల నుండి దూరమైనది. ఇటువంటి స్థితిలో ఈ కాలపు ఇమామ్‌ను విశ్వసించిన అహ్మదీయులు ఆలోచించవలెను. వారిపై గొప్ప బాధ్యత గలదు. అల్లాహ్ తఆలా ఆదేశముల ప్రకారము నడుచుకోవాలని, అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించాలని హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరించి మనకు తెలిపారు. తమ విశ్వాసమును కూడ కోల్పోకూడదు, పీడనము కూడ సృష్టించకూడదు. దైవ ఏకత్వము ఏర్పడుటకు అల్లాహ్ తఆలా సందేశమును ప్రపంచానికి అందించాలని కూడ మనకు గుర్తుండవలెను. అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్ఆన్‌లో మనకు సూచించిన విధముగా మనము ముందుకు వెల్లవలెను. ఆ సూచన ఇట్లు గలదు.

اُدۡعُ اِلٰی سَبِیۡلِ رَبِّکَ بِالۡحِکۡمَۃِ وَالۡمَوۡعِظَۃِ الۡحَسَنَۃِ وَجَادِلۡہُمۡ بِالَّتِیۡ ہِیَ اَحۡسَنُ ؕ اِنَّ رَبَّکَ ہُوَ اَعۡلَمُ بِمَنۡ ضَلَّ
عَنۡ سَبِیۡلِہٖ وَہُوَ اَعۡلَمُ بِالۡمُہۡتَدِیۡنَ ۔

(అన్నహ్ల్:126) అనగా వివేకమమ, మంచి ఉపదేశముతో తమ ప్రభువు వైపు ఆహ్వానించుము. వారితో ఉత్తమోత్తమ నిదర్శనముతో చర్చ జరుపుము. అతని మార్గము నుండి తప్పిపోయిన వానిని నిశ్చయముగా నీ ప్రభువే అందరికంటే ఎక్కువ ఎరుగును. మార్గదర్శనము పొందినవారిని కూడ అతడు అందరికంటే ఎక్కువ ఎరుగును.

ప్రచారము అందించుటకు ఇస్లాం అందమైన బోధనను వ్యాపింపజేయుటకు ఇస్లాం ఆదేశముల వివేకమును నిదర్శనముతో మాట్లాడవలసిన అవసరమున్నది. నేటి నామమాత్రపు ఉలమాలు లేదా కఠినత్వమును ఆశించు సంస్థల వలె చేయకూడదు. నిజమైన విషయమును పీడనమును సృష్టించకుండా ఎంతో వివేకముతో చేరవేయాలని హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సూచించుచున్నారు.

ఒకరితో మాట్లాడినప్పుడు వివేకము, మంచి ఉపదేశముతో మాట్లాడాలని, ఎంతో వినయము, మర్యాదతో మాట్లాడాలని హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం బోధించుచున్నారు. ధర్మయుద్ధము లేదా ఖడ్గముతో ఇస్లాంను వ్యాపింపజేయుటయే నిజమైన పుణ్యమని చాలా అవివేక మౌల్వీలు భావించుచున్న విషయము నిజమే. వారు వాస్తవానికి దాంబికముతో జీవితమును గడుపుచున్నారు. కాని వారు ఆలోచించుచున్నది పొరపాటు. వారి పొరపాటు ఆలోచన వలన దైవ గ్రదంహును నిందించలేరు. వీరిలా మాట్లాడం వారి తప్పిదము. అల్లాహ్ తఆలా గ్రంధములో ఎలాంటి తప్పిదములేదు. నిజమైన సత్యములు, వాస్తవమైన యదార్ధములకు బలవంతము అసవరము లేదు. బలవంతము చేసినచో ఆధ్మాత్మిక నిదర్శనములు బలహీనమని తేలిపోవును. తన పవిత్ర ప్రవక్త సల్లల్లాహు

అలైహి వసల్లంపై فاصبر کما صبر اولوالعزم۔ అనగా గొప్ప సాహసవంతులు సహనము వహించినట్లే సహనము పాటించమని అల్లాహ్ తఆలా బోధన పంపెను. మరల ఇట్లనెను. لا اکراہ فی الدین అనగా ధర్మములో నిర్బంధము ఎట్టి పరిస్థితిలో సమసంజసము కాదు. బలవంతము చేయకూడదు. మరల ఇట్లనెను. ادع الی سبیل ربك بالحکمۃ والموعظۃ الحسنۃ۔ అనగా వివేకమమ, మంచి ఉపదేశముతో తమ ప్రభువు వైపు ఆహ్వానించుము. మరల ఇట్లనెను. والکاظمین الغیظ والعافین عن الناس۔ అనగా విశ్వాసులు తమ కోపమును అదుపులో యుంచుకొందురు. ప్రజలను క్షమింతురు. కనుక మనమందరము ఇస్లామీయ బోధనను పాటించవలెను.

ఖుత్బా జుమా చివరలో గౌ॥ హకీమ్ ముహమ్మద్ దీన్ ఖాదియాన్, గౌ॥ ఫజల్ ఇలాహి అన్వరీ జర్మనీ, గ॥ ఇబ్రాహీమ్ బీన్ అబ్బుల్లాహ్ అమ్జాల్ మరాకిష్ గారి అస్తమయ వార్తను తెలిపి వారి సద్గుణములను ప్రస్తావించి నమాజుల తరువాత వారి పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివిస్తానని హుజూర్ ప్రకటించిరి.

BOOK POST (PRINTED MATTER)

To,

........................................................................

........................................................................

........................................................................